# రాజ్యాంగ నిర్మాత ఆశయాలే స్ఫూర్తిదాయకం

- జైపూర్‌లో ఘనంగా బాబాసాహెబ్ జయంతి వేడుకలు
- విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన సర్పంచ్ కూన భాస్కర్



**జైపూర్, ఏప్రిల్ 14 (జనం పవర్):** డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా జైపూర్ పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయం వద్ద నిర్వహించిన వేడుకల్లో జైపూర్ సర్పంచ్ కూన భాస్కర్ పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ భాస్కర్ మాట్లాడుతూ, అంబేద్కర్ భారత రాజ్యాంగ రూపకర్తగా దేశానికి చేసిన సేవలు అపారమని కొనియాడారు. సమానత్వం, సామాజిక న్యాయం, హక్కుల పరిరక్షణ కోసం ఆయన చేసిన కృషి ప్రతి భారతీయుడికి ఆదర్శమని తెలిపారు. అంబేద్కర్ చూపిన మార్గం సమాజ అభివృద్ధికి దిశానిర్దేశం చేస్తుందని, ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టడం ద్వారానే నిజమైన నివాళి అర్పించినట్టవుతుందని పేర్కొన్నారు. విద్య, చైతన్యం, ఐక్యతతోనే సమాజంలో సానుకూల మార్పు సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం శాంతియుతంగా, ఘనంగా నిర్వహించబడింది.

# ఇందారం సర్పంచ్‌పై చర్యలు తీసుకోవాలి

- జెండాలు తొలగించారని బీఆర్ఎస్ నేతల నిరసన



**జైపూర్, ఏప్రిల్ 14 (జనం పవర్):** మంచిర్యాల జిల్లాలోని జైపూర్ మండలానికి చెందిన ఇందారం గ్రామంలో రాజకీయ ఉద్రిక్తత నెలకొంది. గ్రామ సర్పంచ్ మహమ్మద్ ఫయాజ్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ నాయకులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. మంచిర్యాలలో జరిగిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పర్యటన సందర్భంగా ఇందారం బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన గులాబీ జెండాలు, తోరణాలను సర్పంచ్ ఫయాజ్ తొలగించి చెత్త ట్రాక్టర్‌లో తరలించారని బీఆర్ఎస్ నేతలు ఆరోపించారు. ఈ ఘటనపై ప్రశ్నించిన తమ నాయకులపై సర్పంచ్ అనుచరులతో కలిసి దాడికి ప్రయత్నించారని, ప్రాణహాని బెదిరింపులకు గురిచేశారని పేర్కొన్నారు. బుధవారం ఇందారం బస్టాండ్ వద్ద జరిగిన ఈ ఘటనలో బీఆర్ఎస్ నాయకుడు మహమ్మద్ అమిమ్‌పై దాడికి యత్నించారని, "చంపుతాం" అంటూ బెదిరింపులు చేసినట్లు ఫిర్యాదులో వివరించారు. దీనిపై కఠిన చర్యలు తీసుకొని సర్పంచ్‌పై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా గ్రామ పంచాయతీ సిబ్బందిని సర్పంచ్ తన వ్యక్తిగత అవసరాలకు వినియోగిస్తున్నారని కూడా ఆరోపించారు. గ్రామ ప్రజల సమస్యలను పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నారని, ప్రజల తరఫున ప్రశ్నించిన వారిపై దాడులు చేయడం తగదని హెచ్చరించారు. ఈ సందర్భంగా టీఆర్ఎస్ (బీఆర్ఎస్) మండల పార్టీ అధ్యక్షులు అరవింద్ రావు, నాయకులు అర్నె సమ్మయ్య, పెద్దపల్లి రమేష్ తదితరులు మాట్లాడుతూ, ప్రజా సమస్యలపై పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. సర్పంచ్ పరిపాలనపై గ్రామంలో అసంతృప్తి పెరుగుతోందని, వెంటనే సమస్యలను పరిష్కరించకపోతే ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# అంబేద్కర్ ఆశయాలను ఆచరించాలి

**సమగ్ర మోచి కుల సంఘం ఆధ్వర్యంలో జయంతి వేడుకలు**

**విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు**



**సంగారెడ్డి, ఏప్రిల్ 14 (జనం పవర్):** భారతరత్న, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా సమగ్ర మోచి కుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆయనకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్రెసిడెంట్ కనేరి సీతారాం, వైస్ ప్రెసిడెంట్ అమీల్పూర్ కిషన్, అడ్వైజర్ మరుకుంది మనోహర్, సెక్రటరీ అమీల్పూర్ దయానంద్ పాల్గొన్నారు. వీరితో పాటు సభ్యులు కనేరి రమేష్, యూత్ కమిటీ సభ్యులు ఎం. రమేష్, కే. రూపేష్ తదితరులు పాల్గొని బాబాసాహెబ్ విగ్రహానికి నివాళులు అర్పించారు. అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని, సమాజంలో సమానత్వం, న్యాయం సాధించేందుకు కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. బాబాసాహెబ్ చూపిన బాటలో నడవడమే ఆయనకు ఇచ్చే అసలైన గౌరవమని పేర్కొన్నారు. ఆయన కల్పించిన హక్కుల ద్వారానే వెనుకబడిన వర్గాలకు సామాజిక న్యాయం దక్కుతోందని కొనియాడారు.



# బస్వాపూర్‌లో ఘనంగా బాబాసాహెబ్ జయంతి

**కోహెడ, ఏప్రిల్ 14 (జనం పవర్):** బాబాసాహెబ్ బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా కోహెడ మండలం బస్వాపూర్ గ్రామంలో అంబేద్కర్ యూత్, గ్రామ ప్రజల ఆధ్వర్యంలో బాబాసాహెబ్ కు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గ్రామంలోని యువత, పెద్దలు కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన సేవలను స్మరించుకున్నారు. ఒక చేతిలో పుస్తకం పట్టుకొని మరో చేతి చూపుడు వేలితో దారి చూపిస్తూ జాతిని అత్యంత ప్రభావితం చేసిన దార్శనికుడు అంబేద్కర్ అని కొనియాడారు. సమాజంలో సమానత్వం, విద్య, హక్కుల కోసం ఆయన చేసిన పోరాటాన్ని గుర్తుచేసుకుంటూ ప్రసంగాలు నిర్వహించారు. గ్రామ ప్రజలు ఆయన ఆశయాలను కొనసాగించాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, ఉప సర్పంచ్, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, వార్డ్ మెంబర్లు పాల్గొన్నారు. వీరితో పాటు అంబేద్కర్ యువజన సంఘం నాయకులు, గ్రామ ప్రజలు, స్థానిక నాయకులు, యువకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి బాబాసాహెబ్ కు అంజలి ఘటించారు.

# గ్రామగ్రామాన బాబాసాహెబ్ జయంతి వేడుకలు

- కోహెడ మండలంలో ఘనంగా నివాళులు
- ర్యాలీలు, సభలతో హోరెత్తిన గ్రామాలు



**కోహెడ, ఏప్రిల్ 14 (జనం పవర్):** సిద్దిపేట జిల్లా కోహెడ మండలంలోని వివిధ గ్రామాల్లో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి ఉత్సవాలను గ్రామ సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల ప్రజలు, యువత, నాయకులు కలిసి అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఆయన చేసిన సేవలను, ముఖ్యంగా భారత రాజ్యాంగ నిర్మాణంలో ఆయన పాత్రను స్మరించుకున్నారు. కొన్ని ప్రాంతాల్లో ర్యాలీలు, సభలు నిర్వహించి అంబేద్కర్ ఆలోచనలను ప్రజలకు తెలియజేశారు. సమానత్వం, విద్య, సామాజిక న్యాయం గురించి ఆయన ఇచ్చిన సందేశాలను గుర్తుచేసుకుంటూ ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ ఉత్సవాలు గ్రామాల్లో ఐక్యతను పెంచుతూ అంబేద్కర్ సిద్ధాంతాలను మరింత విస్తరించేలా నిర్వహించినట్లు స్థానికులు తెలిపారు.

# కాశీపూర్‌లో బసవేశ్వర విగ్రహావిష్కరణ ఏర్పాట్లు

**20న విగ్రహావిష్కరణకు సర్వం సిద్ధం**

**స్థలాన్ని పరిశీలించిన జిల్లా అధ్యక్షుడు నర్సింలు**



**కంది, ఏప్రిల్ 15 (జనం పవర్):** కంది మండలం కాశీపూర్ గ్రామంలోని వీరశైవ లింగాయత్ భవన్‌లో ఈ నెల 20వ తేదీన నిర్వహించనున్న బసవేశ్వర విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి సంబంధించి భూమిని పరిశీలించారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లపై అక్కడి పరిస్థితులను పరిశీలిస్తూ పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఇప్పపల్లి నర్సింలు పాల్గొన్నారు. ఆయనతో పాటు క్రమశిక్షణ కమిటీ సభ్యులు సిహెచ్ బసవరాజ్, కోశాధికారి సంతోష్ పాటిల్, గౌరవ సలహాదారు మరెల్లి అడివప్ప, సమాజ సభ్యులు నవీన్ రామోజీ, నాగేశ్వర్, మహేష్ స్వామి, మహిళా సభ్యులు తదితరులు పాల్గొని కార్యక్రమ నిర్వహణపై చర్చించారు. కార్యక్రమం ఘనంగా నిర్వహించేందుకు అన్ని వర్గాల సహకారం అవసరమని వారు పేర్కొన్నారు.

# కానుకూరు, మిట్టపల్లిలో ఎంపీఓ పర్యటన

**నిధుల వ్యయం, బిల్లుల తనిఖీ**

**జయంతి వేడుకల్లో పాల్గొన్న బాపురావు**



**జైపూర్, ఏప్రిల్ 14 (జనం పవర్):** మంచిర్యాల జిల్లా జైపూర్ మండల పంచాయతీ అధికారి శ్రీపతి బాపురావు జైపూర్ మండలంలోని మిట్టపల్లి, కాంకూరు గ్రామ పంచాయతీలను సందర్శించారు. గౌరవ కమిషనర్, పంచాయతీ రాజ్ శాఖ ఆదేశాల మేరకు, జిల్లా పంచాయతీ అధికారి మార్గదర్శకత్వంలో పదిహేనో ఫైనాన్స్‌కు సంబంధించిన వ్యయాలు, వాటికి సంబంధించిన బిల్లులను పరిశీలించారు. గ్రామ పంచాయతీలలో పారిశుధ్య కార్యక్రమాలను సక్రమంగా నిర్వహించి, ఎక్కడా ప్లాస్టిక్ వ్యర్థాలు లేకుండా చూడాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను అతి త్వరగా పూర్తి చేయడానికి లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని బాపురావు సూచించారు. మిట్టపల్లి, కాంకూరు గ్రామ పంచాయతీలలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలలో ఆయన పాల్గొన్నారు. బాబాసాహెబ్ చిత్రపటానికి నివాళులు అర్పించి, గ్రామాల అభివృద్ధికి పంచాయతీ పాలకవర్గం కృషి చేయాలని కోరారు. ఈ సందర్శనలో మిట్టపల్లి గ్రామ సర్పంచ్ కామెర మనోహర్, కాంకూరు గ్రామ సర్పంచ్ కొయ్యాడ సాగరిక పాల్గొన్నారు. వీరితో పాటు పంచాయతీ కార్యదర్శులు సాయికిరణ్, సురేందర్ పాల్గొని రికార్డులను చూపించారు. గ్రామాల్లో అమలవుతున్న సంక్షేమ పథకాలు, మౌలిక వసతుల కల్పనపై అధికారులతో చర్చించారు.

# నూతన భవనంతో బాబాసాహెబ్‌కు గౌరవం

**దండేపల్లిలో అంబేద్కర్ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే**

**ఘనంగా జయంతి వేడుకలు.. పాల్గొన్న నేతలు**

**వేల్పుల నగేష్, జనం పవర్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో**

మంచిర్యాల నియోజకవర్గంలోని దండేపల్లి గ్రామంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ఈ సందర్భంగా మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు గ్రామానికి విచ్చేసి బాబాసాహెబ్ చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. అనంతరం అక్కడ నూతనంగా నిర్మించిన అంబేద్కర్ భవనాన్ని ఆయన ప్రారంభించి ప్రజలకు అంకితం చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ప్రసంగిస్తూ.. అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ తమ జీవితంలో కొనసాగించాలని కోరారు. జయంతి సందర్భంగా కేక్ కట్ చేసి అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. సామాజిక సమానత్వం కోసం బాబాసాహెబ్ చేసిన కృషిని స్మరించుకుంటూ.. ఆయన చూపిన బాటలో నడవడమే అసలైన నివాళి అని పేర్కొన్నారు.

**భారీగా తరలివచ్చిన శ్రేణులు**

ఈ వేడుకల్లో రాష్ట్ర గిరిజన కోఆపరేటివ్ ఆర్థిక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ కోట్నాక తిరుపతి, మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్ పాల్గొన్నారు. వీరితో పాటు సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అంబేద్కర్ సంఘం సభ్యులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నూతన భవనం అందుబాటులోకి రావడం పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.



# కార్యకర్తలే పార్టీకి శ్రీరామరక్ష

**నేరడిగొండలో ఘనంగా బీజేపీ ప్రశిక్షణ కార్యక్రమం**

**ముఖ్య అతిథులుగా ఎంపీ గోడం నగేష్, జిల్లా అధ్యక్షుడు బ్రహ్మానందం**



**వేల్పుల నగేష్, జనం పవర్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో**

ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో 'పండిత్ దీన్ దయాళ్ ప్రశిక్షణ మహా అభియాన్' శిక్షణ కార్యక్రమం మండల అధ్యక్షులు ఆకుల రాజశేఖర్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్, భాజపా జిల్లా అధ్యక్షులు పతంగే బ్రహ్మానందం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ గోడం నగేష్, బ్రహ్మానందం మాట్లాడుతూ.. పార్టీ సిద్ధాంతాలను, కేంద్ర ప్రభుత్వ ప్రజా సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లడంలో శిక్షణ తరగతులు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. కార్యకర్తలు క్రమశిక్షణతో పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యకర్తలే పార్టీకి బలమని, దీన్ దయాళ్ గారి ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గాదె శంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి మాధావ్ రావు అమ్టే, జిల్లా ఉపాధ్యక్షులు బొండ్ల వెంకట స్వామి, బోథ్ నియోజకవర్గం ఇన్ చార్జి బాబా రావు పటేల్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ తాటిపల్లి రాజు, మాజీ దక్షిణ మధ్య రైల్వే బోర్డు మెంబర్ జీవీ రమణ పాల్గొన్నారు. అలాగే మండల ఉపాధ్యక్షులు రమేష్, ప్రధాన కార్యదర్శులు రాజేశ్వర్, రంజిత్, కొప్పుల గంగిరెడ్డి, నరేంద్ర, మహేందర్, పరుశురాం, వినోద్, పీవీ రమణ, కొటేష్, రాజేందర్ రెడ్డి, దురువ రాజు, జలపత్, ధన్ రాజ్, అయిటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బాబాసాహెబ్ ఆశయాలే మార్గదర్శకం

**బిచ్కుందలో ఘనంగా జయంతి వేడుకలు**

**విగ్రహానికి నివాళులర్పించిన చైర్మన్ సీమ షట్కర్**



**జుక్కల్, ఏప్రిల్ 14 (జనం పవర్):** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మున్సిపాలిటీ పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి మున్సిపల్ చైర్మన్ సీమ షట్కర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచనలు నేటికీ సమాజానికి మార్గదర్శకమని అన్నారు. సమానత్వం, సామాజిక న్యాయం, విద్యా ప్రాముఖ్యతపై అంబేద్కర్ చూపిన దారిని ప్రతి ఒక్కరూ అనుసరించాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యత అని, బలహీన వర్గాల అభివృద్ధి ప్రభుత్వాల ప్రధాన లక్ష్యంగా ఉండాలని గడ్డం చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. యువత చదువు ద్వారా ఎదిగి సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని సూచించారు. బాబాసాహెబ్ ఆశయాలను ఆచరణలో పెట్టడమే ఆయనకు మనం ఇచ్చే అసలైన నివాళి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు నౌష నాయక్, దర్పల్ గంగాధర్, శ్యామల, ముజాహిద్ ముజ్జు, చిన్న మారుతి, సాయిని అశోక్ ప్రేమ్ సెట్, బొగడ మీద సాయిలు, చింతల్ హనుమాన్లు, సుచిత్ జాదవ్ పాల్గొన్నారు. గ్రామ పెద్దలు కోలావర్ కుమార్ సెట్, నాలం శ్రీనివాస్, యేన్నవర్ శ్రీనివాస్ సార్, విజయ్ సెట్ తదితరులు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించి ఆయన సేవలను స్మరించుకున్నారు.

# అంబేద్కర్ ఆశయాలు అందరికీ స్ఫూర్తి

**సంగారెడ్డి, ఏప్రిల్ 14 (జనం పవర్):** సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని పాత బస్టాండు వద్ద రాజ్యాంగ రూపకర్త, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా పీఆర్టీయూటీఎస్ సంగారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. జిల్లా అధ్యక్షుడు ఏ. మాణయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ. ప్రభు పూలమాలలు వేసి అంబేద్కర్ విగ్రహానికి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. "నీకోసం జీవిస్తే నీలోనే జీవిస్తావు.. జనం కోసం జీవిస్తే జనం హృదయాల్లో నిలిచిపోతావు" అనే అంబేద్కర్ సందేశాన్ని గుర్తు చేశారు. సమానత్వం, స్వేచ్ఛ కోసం జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు అంబేద్కర్ అందరికీ స్ఫూర్తి అని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను గౌరవిస్తూ సమసమాజ స్థాపన దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. అంబేద్కర్ కలలుగన్న సామాజిక సమతుల్యత, న్యాయం కలిగిన సమాజ నిర్మాణానికి అందరం కలిసి ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా వివిధ మండలాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, రాష్ట్ర బాధ్యులు, జిల్లా బాధ్యులు, ఇతర నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో ముగిసింది.







# అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం

- **నూతన భవనం ప్రారంభం.. విగ్రహ ఆవిష్కరణ**
- **ఘనంగా వేడుకలు జరిపిన ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు**

**దండేపల్లి, ఏప్రిల్ 14 (జనం పవర్):** దండేపల్లి గ్రామంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు పాల్గొన్నారు. ఆయన అంబేద్కర్ చిత్రపటానికి నివాళులు అర్పించి, నూతనంగా నిర్మించిన అంబేద్కర్ భవనాన్ని ప్రారంభించారు. జయంతి సందర్భంగా కేక్ కట్ చేసి అక్కడి వారందరికీ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ప్రసంగించారు. అంబేద్కర్ ఆశయాలను మనందరం నిరంతరం కొనసాగించాలని పిలుపునిచ్చారు. అలాగే దండేపల్లి మండలం రెబ్బెనపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. బాబాసాహెబ్ చూపిన బాటలో నడవడమే ఆయనకు ఇచ్చే నిజమైన గౌరవమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గిరిజన కోఆపరేటివ్ ఆర్థిక అభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్ కోట్నాక తిరుపతి, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్ పాల్గొన్నారు. వీరితో పాటు వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అంబేద్కర్ సంఘ నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# అంబేద్కర్ ఆశయాలే సామాజిక దిశానిర్దేశం

- **కోర్టు చౌరస్తా వద్ద నివాళులర్పించిన ఎమ్మెల్యే, కలెక్టర్, కమిషనర్**
- **బడుగుల అభ్యున్నతికి కాంగ్రెస్ సర్కార్ పెద్దపీట: మేడిపల్లి సత్యం**

**కరీంనగర్, ఏప్రిల్ 14 (జనం పవర్):** బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు అందరం కృషి చేద్దామని చొప్పదండి ఎమ్మెల్యే, జయంతి ఉత్సవాల కమిటీ చైర్మన్ మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. మంగళవారం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని కోర్టు చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యేతో పాటు కలెక్టర్ చిత్రా మిశ్రా, సీపీ గౌస్ ఆలం, అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, ఇతర ఉన్నత అధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అంబేద్కర్ చిన్నతనం నుంచి ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొని, సముద్రాలు దాటి ఉన్నత విద్య అభ్యసించి ప్రపంచ మేధావిగా నిలిచారని కొనియాడారు. సుమారు 30 డిగ్రీలు పూర్తి చేసిన అంబేద్కర్, తన సేవలు దేశానికే ఉపయోగపడాలనే ఉద్దేశంతో భారతదేశానికి వచ్చి విశేష సేవలందించారని వివరించారు.

**రాజ్యాంగంతోనే తెలంగాణ రాష్ట్రం**

విదేశాల రాజ్యాంగాలను అధ్యయనం చేసి, అన్ని వర్గాలకు మేలు చేసేలా భారత రాజ్యాంగం రూపొందించడంలో ఆయన కీలకపాత్ర పోషించారని ఎమ్మెల్యే తెలిపారు. రాజ్యాంగంలోని నిబంధన ద్వారానే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధ్యమైందని గుర్తు చేశారు. పిల్లలను అంబేద్కర్ మాదిరి ఉన్నత చదువులు చదివించాలని తల్లిదండ్రులకు సూచించారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం దళితులకు పెద్దపీట వేస్తూ ఆయన ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తోందని పేర్కొన్నారు. గత ప్రభుత్వానికి సాధ్యం కాని ఎస్సీ వర్గీకరణను అమలు చేశామన్నారు. కేబినెట్‌లో నలుగురు దళిత మంత్రులు, స్పీకర్, డిప్యూటీ సీఎంతో పాటు జిల్లాలో ముగ్గురు దళిత ఎమ్మెల్యేలు ఉన్నామని, అందరికీ అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ, అంబేద్కర్ ఆలోచనలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని సూచించారు. వ్యక్తిగత ఎదుగుదల కంటే సామాజిక ప్రయోజనాలే గొప్పవని చాటిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. క్షేత్రస్థాయిలో సమస్యలను పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

**చదువే అన్ని సమస్యలకు పరిష్కారం**

రాజ్యాంగంతోనే మనం ఈ స్థాయికి చేరుకున్నామని, తాను కూడా ప్రభుత్వ విద్యాసంస్థల్లో స్కాలర్‌షిప్‌తో చదివి ఈ స్థాయికి చేరినట్లు సీపీ గౌస్ ఆలం గుర్తు చేసుకున్నారు. జ్ఞానం, చదువే అన్ని సమస్యలకు పరిష్కారమని బలంగా నమ్మిన ఆయన ఆ రోజుల్లోనే లండన్ వెళ్లి ఉన్నత చదువులు చదివారని వివరించారు. ఆయన చదివిన చదువుకు ఎంతో సంపాదించే వారని, కానీ దేశం కోసం తన జీవితం త్యాగం చేసిన మహనీయుడని పేర్కొన్నారు. సుమారు 50 వేల పుస్తకాలు ఉన్న ఆయన ఇల్లు దేశంలోనే అతిపెద్ద ప్రైవేట్ లైబ్రరీగా నిలిచిందని తెలిపారు. ఆనవాయితీ ప్రకారం భీమ్ యాత్రను ప్రారంభించి, ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, ఆర్డీఓ మహేశ్వర్, మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్ పాల్గొన్నారు. వీరితో పాటు జై తెలంగాణ మాల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షుడు, తెలంగాణ మాల సంఘాల జేఏసీ వైస్ చైర్మన్ దళితరత్న నల్లల కనకరాజు, వివిధ సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో ముగిసింది.

# గ్యాస్ సరఫరాలో ఏజెన్సీ నిర్లక్ష్యం

- **988 బుకింగ్స్ పెండింగ్.. వినియోగదారుల ఇబ్బందులు**
- **రెండు రోజుల్లో పూర్తి చేయాలని అధికారుల ఆదేశం**

**సంగారెడ్డి ఏప్రిల్ 14 (జనం పవర్):** పుల్కల్ మండలంలోని సాయి భారత్ గ్యాస్ ఏజెన్సీపై వినియోగదారుల ఫిర్యాదుల నేపథ్యంలో సంబంధిత అధికారులు దర్యాప్తు చేపట్టగా.. గ్యాస్ సిలిండర్ల సరఫరాలో తీవ్రమైన నిర్లక్ష్యం బయటపడింది. అధికారుల పరిశీలనలో మొత్తం 1275 మంది వినియోగదారులు సిలిండర్ల కోసం బుకింగ్ చేసుకున్నట్లు తెలిసింది. అయితే అందులో కేవలం 290 సిలిండర్లు మాత్రమే డెలివరీ చేయబడగా.. ఇంకా 52 సిలిండర్లు డెలివరీ చేయాల్సి ఉంది. మొత్తం 988 బుకింగ్స్ పెండింగ్‌లో ఉన్నట్లు గుర్తించారు. ఈ పరిస్థితి వినియోగదారులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోంది.





**సరఫరాపై అధికారుల సమీక్ష**

ఈ అంశంపై జిల్లా పౌర సరఫరాల అధికారి గ్యాస్ కంపెనీ సేల్స్ అధికారితో ఫోన్‌లో మాట్లాడి.. తక్షణమే సరఫరా చేపట్టాలని ఆదేశించారు. అలాగే డీలర్లకు సరఫరా ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. అధికారులు ఏజెన్సీకి స్పష్టమైన గడువు విధిస్తూ.. ఏప్రిల్ 15 నాటికి 344 సిలిండర్లు.. ఏప్రిల్ 16 నాటికి మొత్తం పెండింగ్‌లో ఉన్న సిలిండర్ల సరఫరాను పూర్తి చేయాలని ఆదేశించారు.

**నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు**

వినియోగదారులకు ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తగా 40 నుంచి 50 సిలిండర్లను నిల్వలో ఉంచాలని ఏజెన్సీ యజమానిని డిసిఎస్ఓ హెచ్చరించారు. గ్యాస్ సిలిండర్ల బుకింగ్ చేసిన వారికి సమయానికి డెలివరీ చేయకపోవడం పట్ల అధికారులు అసంతృప్తి వ్యక్తం చేస్తూ.. భవిష్యత్తులో ఇలాంటి ఫిర్యాదులు రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.





# రోడ్డు భద్రతలో ప్రజల భాగస్వామ్యం కీలకం

- పాఠ్యాంశాల్లో రోడ్డు నిబంధనల చేరికకు మంత్రి పొన్నం మొగ్గు
- కంది ఐఐటీలో ఘనంగా 'అరైవ్-అలైవ్' ప్రారంభం





**సంగారెడ్డి, ఏప్రిల్ 14 (జనం పవర్):** జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. కంది మండల కేంద్రంలోని ఐఐటీ ప్రాంగణంలో రవాణా శాఖ, రోడ్లు భవనాల శాఖల సంయుక్త ఆధ్వర్యంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా "అరైవ్-అలైవ్" కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి మాట్లాడుతూ, 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈనెల 13 నుండి 18 వరకు రాష్ట్రవ్యాప్తంగా రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం చేపట్టే ప్రతి కార్యక్రమం విజయవంతం కావాలంటే ప్రజల భాగస్వామ్యం తప్పనిసరి అని ఆయన అన్నారు.

### బ్లాక్ స్పాట్స్ గుర్తింపు

రోడ్డు ప్రమాదాలు ఒక కుటుంబాన్ని పూర్తిగా దెబ్బతీస్తాయని, భవిష్యత్తును చీకటిలో నెట్టేస్తాయని పేర్కొంటూ, చిన్నప్పటి నుంచే రోడ్డు భద్రతను పాఠ్యాంశంగా ప్రవేశపెట్టే దిశగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ప్రమాదాలకు కారణమయ్యే బ్లాక్ స్పాట్స్‌ను గుర్తించి తక్షణ చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. ప్రమాదాల్లో గాయపడిన వారికి సాయం చేసే వారికి ప్రోత్సాహకాలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మెదక్ ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ దేశంలో ప్రతి సంవత్సరం సుమారు 1.8 లక్షల మంది రోడ్డు ప్రమాదాల్లో మరణించడం ఆందోళనకరమని, ప్రతి నిమిషం ఎక్కడో ఒకచోట ప్రమాదం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాద సమయంలో వీడియోలు తీయడం కాకుండా బాధితులను ఆసుపత్రికి తరలించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని సూచించారు.

### నిబంధనల అమలుపై అవగాహన

స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్ మాట్లాడుతూ రోడ్డు నిబంధనలు పాటించకపోవడమే ప్రమాదాలకు ప్రధాన కారణమని, చిన్నప్పటి నుంచే వాటిపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. టీజీఎస్ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి మాట్లాడుతూ సంస్థకు చెందిన 10,081 బస్సులతో దేశంలో మూడవ అతిపెద్ద రవాణా సంస్థగా నిలిచి, రోజుకు 6 లక్షల మంది ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుస్తున్నామని తెలిపారు. నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి జాతీయ రహదారులపై అధికంగా జరుగుతున్న ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని హెచ్చరిక సూచికలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఐఐటీ విద్యార్థుల ఆవిష్కరణలను రోడ్డు భద్రతలో వినియోగించుకోవాలని పేర్కొన్నారు.

### ప్రమాద రహిత జిల్లాగా మార్పు

జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ జిల్లాలో రోడ్డు భద్రతకు తీసుకుంటున్న చర్యలను వివరించి, జిల్లాను ప్రమాద రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు అందరూ సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా "అరైవ్-అలైవ్", "రహ-వీర్" పోస్టర్లను మంత్రి ఆవిష్కరించారు. అనంతరం రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞను ఎంపీ రఘునందన్ రావు అందరితో చేయించారు. ఈ కార్యక్రమంలో టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జయప్రకాష్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, టీజీఎస్ఆర్టీసీ కమిషనర్ ఇల్లంబర్తి, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐఐటీ డైరెక్టర్ మూర్తి, అదనపు కలెక్టర్ పాండు, డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ వెంకటరమణ, పోలీస్, రవాణా శాఖ అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలే మనకు స్ఫూర్తి

**హిమాయత్ నగర్ ఏఐటీయూసీ కార్యాలయంలో జయంతి వేడుకలు**

**చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన నేతలు**




**హైదరాబాద్, ఏప్రిల్ 14 (జనం పవర్- సన్నీ ఎడ్వర్డ్):**

బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు అందరం కృషి చేద్దామని ఏఐటీయూసీ తెలంగాణ రాష్ట్ర శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మహమ్మద్ యూసఫ్, ఎస్.బాలరాజు పిలుపునిచ్చారు. మంగళవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా హిమాయత్ నగర్‌లోని ఏఐటీయూసీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యాలయం కామ్రేడ్ సత్యనారాయణ రెడ్డి భవన్ వద్ద అంబేద్కర్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహ, ఏఐటీయూసీ అనుబంధ తెలంగాణ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.శ్రీనివాస్ మూర్తి తో పాటు వివిధ సంఘాల నాయకులు కలిసి పూలమాలలు వేశారు.

### రాజ్యాంగ నిర్మాణంలో అపార కృషి

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నేతలు మాట్లాడుతూ అంబేద్కర్ చిన్నతనం నుంచి ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొని, ఖండాలు దాటి ఉన్నత విద్య అభ్యసించారని పేర్కొన్నారు. ప్రపంచంలోనే గొప్ప మేధావిగా పేరుగాంచిన ఆయన సుమారు 30 డిగ్రీలు పూర్తి చేశారని తెలిపారు. తన సేవలు మాతృదేశానికే ఉపయోగపడాలనే ఉద్దేశంతో భారతదేశానికి వచ్చి విశేష సేవలందించారని వివరించారు. విదేశాల రాజ్యాంగాలను అధ్యయనం చేసి, అన్ని వర్గాలకు మేలు చేసేలా భారత రాజ్యాంగం రూపొందించడంలో కీలకపాత్ర పోషించారని కొనియాడారు. రాజ్యాంగంలో పొందుపరిచిన ఆర్టికల్ ద్వారానే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధ్యమైందని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

### జ్ఞానం, చదువే సమస్యలకు పరిష్కారం

వ్యక్తిగత ఎదుగుదల కంటే సామాజిక ప్రయోజనాలే గొప్పవని చాటిన మహనీయుడు అంబేద్కర్ అని వారు ప్రశంసించారు. మనం అనుభవిస్తున్న రాజ్యాంగ ఫలాలకు ఆయన కృషే కారణమని, ఆయన రాసిన రాజ్యాంగంతోనే అందరం ఈ స్థాయికి చేరుకున్నామని పేర్కొన్నారు. జ్ఞానం, చదువే అన్ని సమస్యలకు పరిష్కారమని బలంగా నమ్మిన ఆయన ఆ రోజుల్లోనే లండన్ వెళ్లి ఉన్నత చదువులు చదివారని వివరించారు. తన పాండిత్యంతో ఎంతో సంపాదించే అవకాశం ఉన్నా, దేశం కోసం జీవితాన్ని త్యాగం చేశారని తెలిపారు. సుమారు 50 వేల పుస్తకాలు ఉన్న ఆయన ఇంటిని దేశంలోనే అతిపెద్ద ప్రైవేట్ లైబ్రరీగా చెప్పుకుంటారని గుర్తు చేశారు. కేంద్ర న్యాయ, కార్మిక మంత్రిగా దేశానికి సేవలందించిన ఆయన ఆలోచనలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని పిలుపునిచ్చారు.



# అణగారిన వర్గాల ఆశాజ్యోతి బాబాసాహెబ్

**ప్రభుత్వ ఆసుపత్రిలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు**

**అన్నప్రసాద వితరణ ప్రారంభించిన డాక్టర్ కృష్ణప్రసాద్**

**కరీంనగర్, ఏప్రిల్ 14 (జనం పవర్):** జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో భారత రత్న, ప్రముఖ న్యాయవాది, అణగారిన వర్గాల అభ్యున్నతికి అనునిత్యం పాటుపడిన మహనీయులు, సంఘ సంస్కర్త బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి డిస్ట్రిక్ కోఆర్డినేటర్ ఆఫ్ హాస్పిటల్ సర్వీసెస్ డాక్టర్ కృష్ణప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అణగారిన వర్గాలకు అంబేద్కర్ చేసిన కృషి ఎనలేనిదని కొనియాడారు. అంబేద్కర్ ఆలోచనలను ముందుకు తీసుకెళ్తూ సమాజాభివృద్ధికి ప్రతి ఒక్కరూ తోడ్పాటు అందించాలని కోరారు. ఆర్థిక నిపుణులుగా, రాజకీయ వేత్తగా దేశానికి ఆయన అందించిన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఆయన చూపిన బాటలో నడవడమే మనం ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం నాయకుడు తుమ్మల రవీందర్, హరి చంద్ర, ఉదయ్ కుమార్ పాల్గొన్నారు. వీరితో పాటు అఫ్తాబ్ అహ్మద్, వాసు, మహమ్మద్ రఫీ, శ్యామ్, హరికృష్ణ, శివకృష్ణ, అనిల్, హరీష్, శ్రీనాథ్, శ్రీకాంత్, అభిలాష్, వెంకటేశ్వర్లు, కుమార్, అహ్మద్ తదితరులు పాల్గొని బాబాసాహెబ్ విగ్రహానికి నివాళులు అర్పించారు. అన్నదాన కార్యక్రమంలో రోగుల సహాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.



# పోతిరెడ్డిపల్లిలో ఘనంగా బాబాసాహెబ్ జయంతి

**విగ్రహానికి పూలమాల వేసిన ఫోరమ్ అధ్యక్షులు శ్రీధర్ మహేంద్ర**

**తరలివచ్చిన మున్సిపల్ కౌన్సిలర్లు.. కాలనీ వాసులు**



**సంగారెడ్డి, ఏప్రిల్ 14 (జనం పవర్):** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న, ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా సంగారెడ్డి పోతిరెడ్డిపల్లిలోని శిల్ప వెంచర్ అంబేద్కర్ కాలనీలో స్థానికులు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫోరమ్ అధ్యక్షులు శ్రీధర్ మహేంద్ర పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు రవీందర్ నాయక్, శైలేష్ రెడ్డి పాల్గొన్నారు. వీరితో పాటు స్థానిక యువ నాయకులు తులసిరామ్, పాండు, అంబేద్కర్ కాలనీ వాసులు మల్లేశం, రాకేష్, శంకర్, చాంద్ అంబేద్కర్‌కు ఘనంగా నివాళులర్పించారు. బాబాసాహెబ్ చూపిన బాటలో నడవడమే ఆయనకు ఇచ్చే అసలైన గౌరవమని నేతలు పేర్కొన్నారు. ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి ఉపాధ్యక్షులు సజ్జద్ ఖాన్, సహ కార్యదర్శి పాండు రంగం, శ్రీకాంత్ ఈ వేడుకల్లో పాల్గొన్నారు. కార్యవర్గ సభ్యులు రాజు మార్కుంది, కిషన్, శ్రీకాంత్ రెడ్డి, రాజ్ కుమార్ తదితరులు పాల్గొని బాబాసాహెబ్ అందించిన స్ఫూర్తిని స్మరించుకున్నారు. అంబేద్కర్ కాలనీలో నిర్వహించిన ఈ వేడుకలు అత్యంత ఉత్సాహంగా సాగాయి.

# రాజ్యాంగ నిర్మాతకు విశ్రాంత ఉద్యోగుల నివాళి

**ఘనంగా బాబాసాహెబ్ జయంతి నిర్వహణ**

**అంజలి ఘటించిన జిల్లా శాఖ నేతలు**




**కరీంనగర్, ఏప్రిల్ 14 (జనం పవర్):** రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం కరీంనగర్ జిల్లా శాఖ భవనంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దేశానికి ఆయన చేసిన సేవలు అజరామరమని, రాజ్యాంగం ద్వారా సామాజిక న్యాయం అందించిన మహనీయుడని నేతలు కొనియాడారు. ఈ జయంతి వేడుకలలో జిల్లా శాఖ అధ్యక్షులు మహమ్మద్ ఉస్మాన్ పాషా, ఆర్థిక కార్యదర్శి పోలాస రామచంద్రం పాల్గొన్నారు. రాష్ట్ర కార్యదర్శి మనోహర్ కుమార్ గౌడ్, అసోసియేట్ ప్రెసిడెంట్ శ్రీ నాగ మోహన్, సంయుక్త కార్యదర్శి శంషాద్దీన్ హాజరయ్యారు. వీరితో పాటు ప్రచార కార్యదర్శి శ్రీధర్ రావు, రాష్ట్ర కౌన్సిలర్ చోట మియా, మాజీ ప్రధాన కార్యదర్శి దామెర మహేందర్ రెడ్డి పాల్గొని బాబాసాహెబ్ ఆశయాలను స్మరించుకున్నారు.

# బడుగుల ఆశాజ్యోతి బాబాసాహెబ్ అంబేడ్కర్

**బెజ్జంకి మండల వ్యాప్తంగా ఘనంగా జయంతి వేడుకలు**

**విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన సర్పంచ్ శ్రీధర్**



**బెజ్జంకి, ఏప్రిల్ 14 (జనం పవర్):** బెజ్జంకి మండలంలోని పలు గ్రామాలలో అంబేద్కర్ జయంతి సందర్భంగా మంగళవారం రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బెజ్జంకి మండల కేంద్రంలో జయంతోత్సవ కమిటీ చైర్మన్, బెజ్జంకి సర్పంచ్ బొల్లం శ్రీధర్ (పెద్దన్న) మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. 135వ జయంతి సందర్భంగా మండల కేంద్రంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు.

### ఆశయ సాధనకు కృషి చేయాలి

అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. భారతదేశంలో సామాజిక సమానత్వం కోసం, అణగారిన ప్రజల విద్యా హక్కుల కోసం, దురాచారాల నిర్మూలన కోసం జీవితాంతం కృషి చేసిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. ఈ సమావేశంలో పలు రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, కుల సంఘాల ప్రతినిధులు, ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు ప్రసంగించి అంబేద్కర్ సేవలను స్మరించుకున్నారు.

